పేదలకు వరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్

మహేశ్వరం, జనవరి 6: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు మహిళలకు వరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాయలంలో మహేశ్వరం, తుక్కుగూడకు చెందిన 60 మందికి రూ. 60 లక్షల 6వేల చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణలో తీసుకువచ్చారన్నారు. గడపకు గడపకు రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించారని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ఏ పథకాలను తీసుకొచ్చిన అందులో మానవీయకోణం దాగి ఉందన్నారు. ఏడున్నరేండ్లలో మహేశ్వరం నియోజక వర్గంలో రూ. 20 కోట్లకు పైచిలుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు ఒక తులం బంగారాన్ని పేదలకు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పథకాలతో బాల్యవివాహాలు పూర్తిగా తగ్గిపోయాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఎక్కువ శాతం అమ్మాయిలే చదువుకుంటున్నారన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని దేశమంతటా అమలు చేసే విధంగా కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల ద్వారా ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెరిగాయని వెల్లడించారు. ఇంటింటికీ తాగు నీరును అందించి ఆడబిడ్డలు ఆత్మగౌరవంగా బతికే విధంగా మాజీ సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆనందం సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ, శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, తాసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీడీవో నర్సింహులు, ఎంఈవో కృష్ణయ్య, మహేశ్వరం ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్దికరుణాకర్‌రెడ్డి, నాయకులు కూనయాదయ్య, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్యయాదవ్, నవీన్, దోమ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే ఆజాం, దుడ్డు క్రిష్ణయాదవ్, కటికెల శ్రీహరి తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, కౌన్సిలర్లు సప్పిడి లావణ్యరాజు, బూడిద తేజస్విని శ్రీకాంత్‌గౌడ్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహేశ్వరంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెరాజ్ హుస్సేన్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మాదన్నపేట, జనవరి 6: యాకుత్‌పుర నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మెరాజ్ హుస్సేన్ తెలిపారు. శనివారం కుర్మగూడ,రైన్‌బజార్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు సమస్యలు ఉన్నాయని వాటిని అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌నగర్ కార్పొరేటర్ ముజఫర్ హుసేన్, కార్పొరేటర్ మహపర,సీనియర్ నాయకులు సంధాని,షరాఫత్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం

మహబూబ్‌ఖాన్ (ఫైల్)

మాదన్నపేట, జనవరి 6: వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుర్మగూడ మూడుగుళ్లు దగ్గర ఉండే మహబూబ్ ఖాన్ ఇంట్లో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. రైన్‌బజార్‌కు చెందిన షేక్ సల్మాన్ ఈ నెల 2వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. బందువులు, స్నేహితులు ఇండ్లల్లో వెతికిన ఆచూకీ దొరకక పోవడంతో ఇరువురి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్నేహితురాలి పుట్టిన రోజుకు వెళ్లి..

నందిని (ఫైల్)

మాదన్నపేట, జనవరి 6: స్నేహితురాలి పుట్టిన రోజుకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయిలాల్‌తోటకు చెందిన నందిని డిసెంబర్ 23న ఉదయం తన స్నేహితురాలి పుట్టిన రోజు ఉందని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మాదన్నపేట, జనవరి 6 : గుర్తు తెలియని మృతదేహం లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్‌బస్తీ చావుని దగ్గర ఓ వృద్ధుడు పడిపోయి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని వృద్ధుడిని పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి వివరాల కోసం అడగగా సమాచారం తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు.

సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీగా జానకి

సైదాబాద్, జనవరి 6: సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీగా జానకి శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు డీసీపీగా పని చేసిన రోహిత్ రాజ్ బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థినులతో పద్మశ్రీ, అర్జున అవార్డుల గ్రహీత ముఖేశ్ కుమార్

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

హయత్‌నగర్, జనవరి 6 : విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పద్మశ్రీ, అర్జున అవార్డుల గ్రహీత ముఖేశ్ కుమార్ సూచించారు. శనివారం హయత్‌నగర్‌లోని జీ హైస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ ఉత్సవాలు ప్రిన్సిపాల్ పూర్ణశ్రీవాస్తవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖేశ్ కుమార్ మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచే చదువుతోపాటు క్రీడలను సమానంగా భావించానని తెలిపారు. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కష్టపడితే తప్పకుండా అన్ని రంగాల్లో రాణించగలుగుతారని సూచించారు. పాఠశాల క్రీడా విభాగానికి అధ్యక్షత వహించిన సుధాకర్, టీమ్ సభ్యుల సహకారంతో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు, అవార్డులు అందజేశారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

హయత్‌నగర్, జనవరి 6 : ప్రభుత్వం తనకు కేటాయించిన ప్లాటుపై నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు అందె రాంబాబు కోరారు. ఈ మేరకు పలువురు వికలాంగులతో కలిసి హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్ మండలం వీరన్నగట్ట శ్రీషిర్డీ సాయినగర్, రెవెన్యూ సర్వే నం.195/1లో ప్లాట్ నం.213/1, 60 గజాల ప్లాటులో నివసిస్తున్న రాంబాబు గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.59 కింద తన ఇంటిని రెగ్యులరైజ్ చేసుకోవడానికి ప్రభుత్వ డిమాండ్ నోటీసు ప్రకారం రూ.లక్షా రెండు వేలు చెల్లించాడు. కాగా రాంబాబు కుటుంబ సభ్యులు ఇంటి వద్ద లేని సమయంలో పిల్లలమర్రి సత్యనారాయణ, సుధాకర్ వర్మ కలిసి నకిలీ పత్రాలతో అక్రమంగా ప్లాటులోకి చొరబడి దౌర్జన్యంగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. కాగా బాధితుడు రాంబాబు ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ అధికారికి లేఖ రాశామని వారి పరిశీలన మేరకు తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు చేస్తామని హయత్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

బడంగ్‌పేట, జనవరి 6 : అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సూచించారు. శనివారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లోని సాయినగర్ ఫేజ్-1 కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి మనోహర్, డీఈఈ జ్యోతిరెడ్డి, ఏఈఈ వినీల్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేత

మన్సూరాబాద్, జనవరి 6: ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు చేయూతనిచ్చేందుకే కరోనా ప్రారంభ సమయంలో ప్రారంభించిన రైస్ ఏటీఎంను మూడు సంవత్సరాలుగా కొనసాగిస్తున్నామని సామాజిక కార్యకర్త, రైస్ ఏటీఎం ఫౌండర్ దోసపాటి రాము తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైస్ ఏటీఎం ద్వారా పేద ప్రజలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ ఏటీఎం వలంటీర్లు రాఘవేంద్ర, కరణ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాములు యాదవ్

రైతుబంధు ఎప్పుడు వేస్తరు?

ఆర్కేపురం, జనవరి 6 : ప్రజా సమస్యలపై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పోరాటం చేస్తుందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్ అన్నారు. ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్-2024ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రైతుబంధు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు రైతుబంధు ఇవ్వలేదని అన్నారు. రేషన్ కార్డులు లేకున్నా అర్హులకు ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే ప్రజా సమస్యలపై ఏఐఎఫ్‌బీ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఉపాధ్యక్షుడు శివలింగం, మల్లేశ్‌యాదవ్, నాయకులు దార్ల రాజు స్వామి, సిద్ధు బీమ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

మన్సూరాబాద్, జనవరి 6: ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. చివరి రోజున మన్సూరాబాద్ డివిజన్ పరిధి జడ్జెస్‌కాలనీలోని వార్డు కార్యాలయం, చంద్రపురికాలనీలోని కమ్యూనిటీ హాల్, వినాయక్‌నగర్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్, నాగోల్ డివిజన్ పరిధి సౌత్ ఎండ్ పార్కు కాలనీలోని కమ్యూనిటీ హాల్, లలితానగర్ కాలనీలోని నాగోల్ వార్డు కార్యాలయం, నాగోల్‌లోని మహిళా భవనం, బ్లైండ్స్‌కాలనీలోని కమ్యూనిటీ హాళ్లకు ప్రజలు విచ్చేసి దరఖాస్తు ఫారాలను అందజేశారు. పది రోజుల పాటు ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ పరిశీలించారు.

జడ్జెస్‌కాలనీలోని వార్డు కార్యాలయంలో దరఖాస్తులను అందజేస్తున్న ప్రజలు

ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్

ముగిసిన ప్రజాపాలన..

మహేశ్వరం, జనవరి 6: ప్రజాపాలనలో మొత్తం 15,332 దరఖాస్తులను స్వీకరించామని ఎంపీడీవో నర్సింహులు తెలిపారు. 584 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు. నేటితో ప్రజాపాలన ముగిసిందన్నారు. తాసీల్దార్ మహమూద్ అలీ, ఎంపీవో రవీందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా మాధవరెడ్డి

కందుకూరు. జనవరి 6 : మండల పరిధిలోని కొత్తగూడ మాజీ సర్పంచ్ బొక్క మాధవరెడ్డి కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆయన చేస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఎంపిక చేసింది. ఆయన సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఎన్నిక కావడంతో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, కొత్తగూడ సర్పంచ్ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బొక్క సత్యనారాయణరెడ్డి, ఎల్లారెడ్డిలు ఆయనను కందుకూరులో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

నిరాశ్రయులకు దుప్పట్లు అందజేత

మన్సూరాబాద్, జనవరి 6: దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, మన్సూరాబాద్, నాగోల్, మలక్‌పేట్ తదితర ప్రాంతాల్లో పుట్‌పాత్‌లు, మెట్రో స్టేషన్ల కూడలిలో రాత్రి సమయంలో నిద్రిస్తున్న అనాథలు, నిరుపేదలకు చలి నుంచి ఉపశమనం పొందేందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, సామాజిక కార్యకర్త, డాక్టర్ పెండెం కృష్ణకుమార్ దుప్పట్లను అందజేశారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

సైదాబాద్, జనవరి 6: సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, మ్యూజిక్, డ్రామా వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పి.శ్రీనివాసరావు, కార్యదర్శి కృష్ణ కుమార్, కోశాధికారి జూపుడి సుధాకర్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్‌ఓడిలు డాక్టర్ శేఖరం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

హయత్‌నగర్, జనవరి 6 : డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. శనివారం హయత్‌నగర్ డివిజన్‌లోని సూర్యనగర్, పరమేశ్వర కాలనీ, శుభోదయ కాలనీల్లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ అధికారులతో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో వీధి చివరకు ఉండే ఇండ్లకు కూడా సౌకర్యవంతంగా ఉండేలా డ్రైనేజీ లైన్‌ను పొడిగించాలని అధికారులకు పేర్కొన్నారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ మేనేజర్ రాజు, సూపర్‌వైజర్ బాలు నాయక్, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

నాలా పనులు వేగవంతంగా చేయాలి

సైదాబాద్, జనవరి : సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వర్ బజార్ వరదనీటి కాలువని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. నాలా పనులను వేగవంతంగా చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకన్న ,బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ రమణమూర్తిని సన్మానిస్తున్న లెక్చరర్లు

ప్రిన్సిపాల్‌కు సన్మానం

మహేశ్వరం, జనవరి 6: మహేశ్వరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సీ.హెచ్ రమణమూర్తి గత వార్షిక సంవత్సరం 2023లో కళాశాలకు సెలవులు పెట్టకుండా రెగ్యులర్‌గా తన విధులను నిర్వర్తించినందుకు లెక్చరర్లు శనివారం కళాశాల ఆవరణలో ఆయనను ఘనంగా సన్మానించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు రోజారాణి, నర్సిరెడ్డి, పద్మావతి, శైలజ, లాలు, మంజు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి

కందుకూరు. జనవరి 6 : డ్వాక్రా మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతానని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మహిళ మ్యాక్ అధ్యక్షురాలు మణెమ్మ శేఖర్‌రెడ్డి, గంగాపురం కవిత కరుణాకర్‌రెడ్డి, శివలీలా, సురుసాని స్వరూప కృష్ణారెడ్డి, సభ్యులు ఆయనను కలిసి డ్వాక్రా రుణాలు తీసుకున్న మహిళలకు పావలా వడ్డీ వర్తించే విధంగా కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న డ్వాక్రా మహిళలు

వేంకటేశ్వర స్వామి కల్యాణానికి రావాలని..

మహేశ్వరం, జనవరి 6: అమీర్‌పేట్‌లో ఈ నెల 14న నిర్వహించనున్న వేంకటేశ్వర స్వామి కల్యాణానికి రావాలని కోరుతూ శనివారం వేంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఆవుల రమేశ్ ఆధ్వర్యంలో నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌ను ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లూరి రాజు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, క్రిష్ణ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్

క్యాలెండర్ ఆవిష్కరణ

మన్సూరాబాద్, జనవరి 6: నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలమురళీ శర్మ, కమిటీ సభ్యులు యాదగిరి, హన్మంతరావు, అశోక్, రమేశ్, రవి, కృష్ణమూర్తి, కేశవులు, వినోద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్‌కు సేవాస్ఫూర్తి అవార్డు

ఆర్కేపురం, జనవరి 6 : ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌కు సేవాస్ఫూర్తి అవార్డు అందజేశారు. తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవంలో రాజేశ్‌కు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ కిశోర్‌గౌడ్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ వల్లం, సెంకరి సత్యనారాయణ, శంకర్ నారాయణ, దైవజ్ఞశర్మ తదితరులు ఉన్నారు.

మహేశ్వరం డిపోలో ప్రత్యేక పూజలు

మహేశ్వరం, జనవరి 6: వన భోజనాలలో భాగంగా మహేశ్వరం డిపోలో అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్టీసీ ఉద్యోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం సుచరిత, డిపో మేనేజర్ మోహన్‌రెడ్డి, సీఐ అంజమ్మ ఉద్యోగులు కిశోర్, పెంటేశ్, మల్లేశ్, రమేశ్, ఆనంద్, నర్సింహ, శంకర్‌నాయక్, మల్లేశ్, బీరప్ప, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలు బదిలీ.. సన్మానం

కందుకూరు. జనవరి 6 : లేమూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అరుంధతి బదిలీపై వెళ్లడంతో ఆమెను శనివారం పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, నర్సింలు, మూర్తుజా, వెంకటేశం, సాయి, విజయలక్ష్మి, పద్మ, అనిత. కల్లేశ్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Dt: 06/01/2024

The general public is hereby informed that, my clients (1) E.Venkateswar, S/o. Late E.V.Ramalingam & E.Ratna bai, aged about 55 years, Occ: Business, R/o: H.No.1-7-1002/2, Ramnagar, Musheerabad, Hyderabad-020, (2) Smt. G. Lalithamma, W/o. G.Chenna Reddy, Aged about 66 years, Occ: Business, R/o: H.No.11-13-554/2, Road No.15, Alkapuri, R.K.Puram, Saroornagar, Hyderabad-035, are the joint absolute owners and possessors of land bearing Plot No.2D (Part), admeasuring 800.00 Sq. Yards and Plot No.2D (Part) admeasuring 1200.00 Sq. Yards, respectively thus total admeasuring 2000 Sq. Yards, in Sy.Nos.53 & 54, situated at Mansoorabad Village, Saroornagar Revenue Mandal, under GHMC L.B.Nagar Circle, Ranga Reddy District which is bounded by North: Road to Karmanghat (120'0 Wide Road), South: Part of Plot No.2D pertaining to 400 Sq yards in Sy No.76 in Sahebnagar Kurdhu Village, East: 15'0 Wide Road, West: Neighbours House which is the schedule property.

It is to be informed that, if anyone came in to light and claiming that they are the owners of the above mentioned property by showing any documents, obtain the loan from bankers, other financial transactions my clients are not liable for any issues and my clients are no way concerned to either of persons or documents.

Sd/- **KUPPAM NAGA PRASAD**
ADVOCATE & ASSOCIATES,
O/o: Plot No.7 N/P, Road No.2,
Sowbhagyapuram Colony, Kothapet,
Hyderabad-500102.
Cell No.9866 750 710